వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 92 గురువారం | 05 అక్టోబర్ 2023 | పేజీలు : 10 | వెల రూ. 5

## కరెంట్ మోటార్ల దొంగలు అరెస్టు



ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో కరెంట్ మోటార్ల దొంగతనానికి పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి నుంచి 13 కరెంట్ మోటర్లు స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ రవీందర్, మామునూర్ ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్, ఎస్సై శ్రీకాంత్‌తో పాటు సిబ్బందిని డీసీపీ అభినందించారు.
– వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

# తూర్పులో కారు.. యమ జోరు




## రేపటి సంక్షేమ సంబురాలకు రానున్న కేటీఆర్
## గ్రాండ్‌గా వెల్ కమ్ చెప్పనున్న ఎమ్మెల్యే నన్నపునేని
## ఖిలా వరంగల్ వేదికగా మోగనున్న ఎన్నికల శంఖారావం
## 60 వేల మందితో భారీ బహిరంగ సభ



వరంగల్ తూర్పులో కారు జోరందుకుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమమే గీటురాయిగా దూసుకుపోతోంది. టీ కప్పులో తుఫాన్‌లా వచ్చిన చిన్నచిన్న సమస్యలకు ఫుల్ స్టాప్ పెట్టి జెట్ స్పీడ్ నందుకుంది. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ శుక్రవారం నగరానికి విచ్చేయనున్న సందర్భంగా గ్రాండ్ వెల్ కమ్ చెప్పేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రంలోనే కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ సంబురాలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే నరేందర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఒకే రోజు 15వేల మంది లబ్ధిదారులకు సంక్షేమ కానుకలు అందించనున్నారు. ఖిలా వరంగల్ వేదికగా నిర్వహించనున్న ఈ సభలో మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికల విజయ శంఖారావం మోగించనున్నారు. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలతోపాటు 60వేల మంది ఈ భారీ బహిరంగ సభకు హాజరు కానున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

## ఆశా వర్కర్ల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం




2లో..

- తోపులాట, లాఠీ ఛార్జి
- పది మందికి గాయాలు
- 200మంది అరెస్ట్

## రామప్పలో ప్రత్యేక శిక్షణ



8లో

దేశ, విదేశాల నుంచి హాజరైన 35 మంది
తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఏర్పాట్లు

## కల్వకుంట్ల కుతంత్రాలకు కాలం చెల్లింది

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ బాబు
- విలేకరుల సమావేశంలో కేటీఆర్‌పై ధ్వజం



8లో..